క్లుప్తంగా

కలెక్టరేట్‌లో చలివేంద్రం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

రఘునాథపాలెం: మండలంలోని వీ.వీ.పాలెం పీఏసీఎస్ ఆధ్వర్యాన కలెక్టరేట్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఈ చలివేంద్రాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ రావూరి సైదుబాబు, రావెళ్ల శ్రీనివాస్, డీసీఓ గంగాధర్‌తో పాటు డెరెక్టర్ మొర్రిమేకల నాగేశ్వరరావు, ఐతగాని తిరుపతిరావు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంతకాలు సేకరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

ఖమ్మంలీగల్: జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం ఐలు జిల్లా, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో న్యాయవాదుల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి అందజేసే వినతిపత్రంపై సంతకాల సేకరణ చేపట్టారు. అలాగే అడ్వకేట్ అమెండమెంట్ డ్రాఫ్ట్ బిల్లు–2025 పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తొండపు వెంకటేశ్వరరావు, గద్దల దిలీప్, కార్యవర్గం, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ, ఐలు కేంద్ర కమిటీ సభ్యులు ఏడునూతల శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మందడపు శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు రామలక్ష్మి, జిల్లా అధ్యక్షుడు నలమల నవీన్ చైతన్య, ప్రధాన కార్యదర్శి చింతనిప్పు వెంకట్, ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పబ్బతి రామబ్రహ్మం, పాగోలు కిశోర్ బాబు పాల్గొన్నారు,

ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు సరికాదు



మాట్లాడుతున్న సౌజన్య

ఖమ్మంవన్‌టౌన్: పదేళ్లు మోసపూరిత హామీలతో అధికారం చలాయించి ఇష్టారాజ్యంగా వ్యవహరించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సరికాదని, ఎమ్మెల్సీ కవితపై జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర మేయర్ నీరజలు ధ్వజమెత్తారు. మంగళవారం నగరంలోని కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డిభవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఖమ్మం అభివృద్ధిపై మంత్రులను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, మంత్రులపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ కవిత వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సుగుణ, భార్గవి, చంద్రిక, రాయల కృష్ణవేణి, గుంటి భవాని, బలుసు లక్ష్మీ, నసీమా, గోవిందమ్మ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఓదెలా 2
వినోద	మ్యాడ్ స్క్వేర్
సాయిరాం	ఒక్కడు
ఆదిత్య	అర్జున్ S/o వైజయంతి
శ్రీనివాస	జాక్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	4
వంకాయ	20		20
బెండకాయ	20	పాలకూర	4
పచ్చిమిర్చి	36		20
కాకర	44	చుక్కకూర	4
బీర	46		20
దొండ	16	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	80	గోంగూర	4
గోరుచిక్కుడు	40		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	36		30
క్యారెట్	30	పుదీన	1
క్యాప్సికం	36		20
బీట్‌రూట్	24	-ఖమ్మం వ్యవసాయం	

లెక్కకు మించినా.. ఫలితం శూన్యం

కేఎంసీ పారిశుద్ధ్య కార్మికులు ఎక్కువున్నా.. పనులు సున్నా..

- ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారో తెలియని పరిస్థితి
- సరిపోవడం లేదని మరికొంత మందిని నియమించేందుకు ప్రతిపాదనలు
- పెరుగుతున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది





పారిశుద్ధ్య పనుల్లో కార్మికులు (ఫైల్)

ఖమ్మంమయూరిసెంటర్: పట్టణాలు, నగరాలు సుందరీకరణతో పాటు అభివృద్ధికి పారిశుద్ధ్యమే కీలకం.. శుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులదే కీలకపాత్ర. ఇక అభివృద్ధి చెందుతున్న నగరంలో వీరికి పనిభారం ఎక్కువగానే ఉంటుంది. ఖమ్మం నగరంలో పారిశుద్ధ్య పనులకు కార్మికుల సంఖ్య లెక్కకు మించి ఉన్నా పనులు మాత్రం జరగడం లేదనే విమర్శలున్నాయి. ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని, డ్రెయినేజీల్లో మురుగుఎత్తిన వారు కనిపించడం లేదని స్వయంగా కార్పొరేటర్లే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య పనులకే రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు 1044 మంది పనిచేస్తుండగా వీరిలో 900 మంది వరకు పారిశుద్ధ్య పనుల కోసమే నియమించినట్లు తెలుస్తోంది. వీరంతా ఎక్కడ పనిచేస్తున్నారో ఎవరికీ తెలియని పరిస్థితి కేఎంసీలో నెలకొంది.

పీహెచ్ వర్కర్ల సంఖ్య ఎక్కువే..

పారిశుద్ధ్య పనుల కోసం పబ్లిక్ హెల్త్‌వర్కర్లను పెద్ద సంఖ్యలోనే కేఎంసీ అధికారులు నియమించారు. రెగ్యులర్ కార్మికులు 80 మంది పనిచేస్తుండగా ఔట్‌సోర్సింగ్ విధానంలో పీహెచ్ వర్కర్లుగా 675 మంది, జవాన్లుగా 40 మంది, ట్రాక్టర్ డ్రైవర్లుగా 30 మంది, స్వచ్ఛ ఆటోడ్రైవర్లుగా 45 మంది పనిచేస్తున్నారు. దీనికి అదనంగా పారిశుద్ధ్య పనుల కోసం కాంట్రాక్ట్ పద్ధతిలో 32 ప్రైవేట్ ట్రాక్టర్లను ఉపయోగిస్తున్నారు. వీటిపై డ్రైవర్లు, హెల్పర్లు కలిపి 108 మంది ఉన్నారు. ఇక పార్కుల్లో 38 మంది, గోళ్లపాడు చానల్‌పై 16 మంది అదనంగా పనిచేస్తున్నారు. ఉన్న 60 డివిజన్లకు ఈ సంఖ్యను చూస్తే ఉండాల్సిన దాని కన్నా ఎక్కువ మందే పనుల్లో ఉన్నట్లు అధికారిక వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయినా ఏ డివిజన్‌లో చూసినా 10 మందికి మించి కార్మికులు పనిచేయడం లేదని కార్పొరేటర్లు అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తుండటం గమనార్హం.

అంతా గోల్‌మాల్..

నగరంలో పారిశుద్ధ్య పనులకు 900 మంది కార్మికులను నియమించారు. పార్కులు, వాక్‌వేలు, కూడళ్లు కాకుండా డివిజన్లకు ఔట్‌సోర్సింగ్, రెగ్యులర్, కాంట్రాక్ట్ కార్మికులు 863 మంది వరకు పారిశుద్ధ్య పనులకు కేటాయించారు. వీరంతా పనులకు రాకున్నా, కార్మికులు లేకున్నా కొంతమంది జవాన్లు, కాంట్రాక్టర్లు హాజరేసి అధికారులను మాయ చేస్తున్నారన్న విమర్శలున్నాయి. పనిచేస్తే డివిజన్లలో కొత్తగా అదనపు కార్మికులను నియమించాల్సిన అవసరం లేదనే చర్చ సాగుతోంది. కమిషనర్, మేయర్ కార్మికుల సంఖ్య, వారి విధులపై దృష్టి సారిస్తేనే పారిశుద్ధ్యం మెరుగుపడటంతోపాటు కేఎంసీకి భారం తగ్గుతుందని పేర్కొంటున్నారు.

ఏటేటా పెరుగుతూ..

కేఎంసీలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సంఖ్య ఏడాదికేడాది పెరుగుతూ వస్తోంది. పారిశుద్ధ్య అవసరాల కోసం అధికారులు కార్మికులను నియమిస్తుండగా వారు కొన్ని రోజుల తర్వాత అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకుని కార్యాలయాల్లోకి తమ పేర్లను మార్చుకుంటున్నారు. అర్హత లేకున్నా సర్టిఫికెట్లు చూపించి కంప్యూటర్ ఆపరేటర్లుగా కొందరు తిష్ట వేస్తుంటే.. మరికొందరు అధికారుల వద్ద సహాయకులుగా చేరి కార్యాలయాల్లోనే ఉండిపోతున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య తగ్గుతోంది. ఇక క్షేత్రస్థాయిలో సంఖ్య ఎక్కువ ఉన్నా వారు ఎక్కడ పనిచేస్తున్నారో తెలియని పరిస్థితి ఉంది. దీంతో కార్పొరేటర్లు తమకు అదనంగా కార్మికులను నియమించాలని కోరుతున్నారు. కార్పొరేటర్ల కోరిక మేరకు డివిజన్‌కు ముగ్గురు చొప్పున పారిశుద్ధ్య కార్మికులను నియమించుకునేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఇదే జరిగితే లెక్కకు మించి వేతనాలకే ఖర్చు అవుతుందనే చర్చ ఉంది.

ఇంటర్‌లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా వారిని అధ్యాపకులు అభినందించారు..



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

>>> **ఖమ్మం సహకారనగర్:** నగరంలోని ఏఎస్‌ఆర్ శాంతినగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అత్యధిక మార్కులు వచ్చాయని ప్రిన్సిపాల్ గోవిందరావు తెలిపారు. ద్వితీయ ఎంపీసీ విభాగంలో గోలి సాయికిరణ్ 985, వేల్పుల సింధు 972, బైపీసీలో ఆర్.కృపాచందన 952 మార్కులు, ప్రథమ ఎంపీసీలో రావుల కిషోర్ రెడ్డి 464, ఎస్‌కె.షాహీద్, సీఈసీలో జె.పావని 475, హెచ్‌ఈసీలో 439 మార్కులు సాధించారన్నారు.



రూప



శిల్ప



గణేష్

>>> **నేలకొండపల్లి:** స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ద్వితీయ ఎంపీసీలో రూపాశ్రీ 984, సీహెచ్.రమ్య 970, బైపీసీలో శిల్పా 963, ప్రవల్లిక 937, ప్రథమ ఎంపీలో పి.ధనలక్ష్మి 468, యం.ధరణి, బైపీసీలో వెన్నెల 427 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ యం.పద్మావతి తెలిపారు.

>>> **తిరుమలాయపాలెం:** మండలంలోని కేజీబీవీలో ద్వితీయ ఎంపీసీలో 920, బైపీసీలో 833 మార్కులు సాధించారు. పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ ఎంపీసీలో టి.గణేష్ 461 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 26 శాతం, ద్వితీయ సంవత్సరంలో 38 శాతం ఉత్తీర్ణతకు పడిపోయింది.



రామ్‌చరణ్



భానుప్రకాష్

>>> **రఘునాథపాలెం:** మండలంలోని గిరిజన గురుకుల ప్రతిభా జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారని ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి తెలిపారు. ద్వితీయ ఎంపీసీలో మూడు రాంచరణ్ 975, రమావత్ భానుకుమార్ 974, బైపీసీలో భూక్యా భానుప్రకాష్ 949, ధరావత్ దామోదర్ 946, ప్రథమ ఎంపీసీలో బానోత్ జశ్వంత్ 462, మాలోత్ అభిలాష్ 461, బైపీసీలో బానోత్ చరణ్ 428, జాదవ్ తరుణ్ 427 మార్కులు సాధించగా మొత్తం 98 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు.

కేజీబీవీ విద్యార్థినులు..



జే.అను

రఘునాథపాలెంలోని కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ లత తెలిపారు. ఈ సందర్భంగా ద్వితీయ ఇంటర్‌లో జె.అనూ 980, శ్రీజ 975 మార్కులు, శృతి 973 మార్కులు సాధించారని, మొత్తం 95శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు ప్రినిపాల్ తెలిపారు.



విజయకుమారి



నాగేశ్వరి

>>> **కూసుమంచి:** కూసుమంచిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీలో పీ. భార్గవి 409 మార్కులు, కస్తూర్బా కళాశాలలో ద్వితీయ సీఈసీలో నాగేశ్వరి 853 మార్కులు, ఎంపీహెచ్‌డబ్ల్యూలో విజయకుమారి 963, ప్రథమ సీఈసీ స్వప్న 473, ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూపులో శ్రీవల్లి 458, మార్కులతో టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను కస్తూర్బా కళాశాల ఎస్‌ఓ అజితకుమారి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ వీరభద్రరావు, అధ్యాపకులు అభినందించారు.

ప్రపంచ గమనాన్ని మార్చిన లెనిన్



మాట్లాడుతున్న హేమంతరావు



సీపీఎం ఆధ్వర్యంలో..



కామేపల్లిలో..

ఖమ్మం మామిళ్లగూడెం: సిద్ధాంతం, ఆచరణ, పోరాటంతో ప్రపంచ గమనాన్ని మార్చిన మహనీయుడు వీఐ లెనిన్ అని, ఆయన మార్గం నేటికీ ఆదర్శనీయమని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. లెనిన్ జయంతి సందర్భంగా స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో మంగళవారం లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె. శ్రీనివాస్, యానాలి సాంబశివరెడ్డి, సైదా, చావా వెంకట్రావు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, మతతత్వ ఎజెండా దేశానికే ప్రమాదకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. మంగళవారం ఖమ్మం సుందరయ్య భవనంలో లెనిన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యు లు వై.విక్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, పారుపల్లి ఝున్సీ, బండారు రమేష్, తిరుపతిరావు, ఎస్.కె.బషీరుద్దీన్, మీరాసాహెబ్, ఎం.సుబ్బారావు, కె.దేవేంద్ర, బోడపట్ల సుదర్శన్, ప్రకాష్, రవీందర్, వీరబాబు, వెంకటేశ్వరరావు, నన్నక గోవిందరావు, వెంకన్నబాబు, నామా లక్ష్మినారాయణ, ప్రవీణ్, సుధాకర్, సిహెచ్. భద్రం, పుల్లారావు పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో..

కామేపల్లి: లెనిన్ జయంతి సందర్భంగా మండలంలోని ముచ్చర్లలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, ఆంగోత్ లాలు, కోలా అప్పారావు, సిరిపురపు సూర్యం, సోమనబోయిన ఉపేందర్, గుగులోత్ బీమ్‌సింగ్, కోలా దర్గయ్య, ధర్మసోత్ రాము, జర్పల సామ్యానాయక్, జంగం వెంకన్న, జగదీశ్, ప్రసాద్, చిన్న, నాగయ్య రమేశ్, వీరభద్రం పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం డిపో పరిధిలో, ఆర్టీసీ బస్సులకు సంబంధించిన సూచనలు, సలహాలు, ఫిర్యాదు తెలియజేయడానికి బుధవారం సాయంత్రం 4:00 నుంచి 5:00 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఖమ్మం డీఎం దినేష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో 9959225958 నంబర్‌కు డయల్ చేయవలసిందిగా పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖమ్మంఅర్బన్: నగరంలోని మమతరోడ్డు సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రత్యామ్నాయ లైన్ పనులు జరుగుతున్న నేపథ్యంలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీ యాదగిరి, ఏఈ లక్ష్మణ్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు 11 కేవీ డైరీ ఫీడర్ పరిధిలోని వైరారోడ్డు, ఇందిరానగర్, రోటరీనగర్ ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి



ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

కూసుమంచి: తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని నర్సింహులగూడెంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్‌ఎం విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం లీగల్: ఈనెల 27న వరంగల్లో నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు న్యాయవాదులు ఎక్కువ సంఖ్యలో హాజరుకావాలని కోరుతూ సభ పోస్టర్లను జిల్లా కోర్టు ఆవరణలో బీఆర్‌ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిచ్చల తిరుమలరావు,కొత్త వెంకటేశ్వరరావు, శేషగిరి, కృష్ణారావు, సుగుణ రావు, చింతల, రామ్మూర్తి, లలిత మహేష్ పాల్గొన్నారు.

తహసీల్‌లో హెల్ప్‌డెస్క్



పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ రమేష్

నేలకొండపల్లి: షెడ్యూల్ ప్రకారం గ్రామసభ జరిగే రోజున లేని రైతుల కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకునేందుకు హెల్ప్‌డెస్క్‌ను తహశీల్‌లో ఏర్పాటు చేయనున్నట్లు పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ సూచించారు. మండలంలోని బైరవునిపల్లిలో మంగళవారం జరిగిన రెవెన్యూ గ్రామసభను సందర్శించి రిజిస్టర్ నమోదును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతితో రెవెన్యూ సమస్యలు పరిష్కారమవుతాయని, గ్రామసభలో దరఖాస్తులు ఇవ్వలేని రైతుల కోసం ప్రత్యేకంగా తహశీల్‌లో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను మే 1 నుంచి క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టేందుకు ప్రత్యేకంగా నాలుగు టీమ్ లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి, తహసీల్దార్లు వి.వెంకటేశ్వర్లు, తఫ్జల్ హుస్సేన్, డిప్యూటీ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐలు ఆలస్యం మధుసూధన్‌రావు, అల్లం రవి అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన పోషణ వారోత్సవాలు



సామూహిక అక్షరాభ్యాసం ..

నేలకొండపల్లి: అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించిన పోషణ పక్షం వారోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం లో జరిగిన తిరుమలాయపాలెం ఐసీడీఎస్ ఏసీడీపీవో రత్నకుమారి ముగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. అనంతరం సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రసన్నా, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.నాగమణి, అంగన్‌వాడీ టీచర్ అన్నపూర్ణ, ఆయాలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీ సమాచారం..

కాల్వ పనులు పరిశీలించిన కమిషనర్



పనులను పరిశీలిస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని లకారం చెరువు వద్ద చేపట్టిన కాల్వ నిర్మాణ పనులను కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభం నాటికి స్టోమ్‌వాటర్ డ్రైన్లతో పాటు మురుగు కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, కాల్వ వెడల్పు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

విభాగాల్లో..

కేఎంసీ కార్యాలయంలోని ఎస్టాబ్లిస్‌మెంట్ (సీ1, సీ2) విభాగాన్ని కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. ఉద్యోగులు, సిబ్బంది ఎవరు ఎక్కడ కూర్చుంటున్నారని ఆరా తీశారు. సీ1, సీ2 సెక్షన్లు ఒకే గదిలో ఉండాలని ఆదేశించారు. ఇంకుడుగుంతల నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు గుంతలు లేని ఇళ్లల్లో నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వసుందర సూచించారు. వార్డు ఆఫీసర్లతో గంకుడు గుంతలపై సమీక్షించారు.

ఉద్యోగులకు యూనిఫాం అందజేయాలి..

కేఎంసీలో పనిచేసే పర్మినెంట్ ఉద్యోగులైన నాల్గవ తరగతి సిబ్బంది, డ్రైవర్లు, జవాన్లు అందరికీ యూనిఫాం, కొబ్బరి నూనె, సబ్బులు అందజేయాలని కోరుతూ ఉద్యోగ సంఘ నాయకులు కేఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. నగర పాలకసంస్థ యూనియన్ అధ్యక్షుడు బుర్రి వెంకటేశ్వర్లు, కోశాధికారి కుక్కల చంద్రశేఖర్, సీహెచ్ సూర్యం, ఎన్వీ దుర్గాప్రసాద్, అజీమ్, సక్కుబాయి, పుట్టల ప్రభాకర్, ఒలికి గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

పెవిలియన్ గ్రౌండ్‌లో సౌకర్యాలు..

పెవిలియన్ గ్రౌండ్‌లో సౌకర్యాలు కల్పించాలని వాకర్స్, సీనియర్ సిటిజన్స్ కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు వినతిపత్రం అందజేశారు. వాకింగ్ ట్రాక్ చుట్టూ ఉన్న విద్యుత్ దీపాలు మరమ్మతులు చేయాలని, ఓపెన్ జిమ్ పరికరాలను మరమ్మతులు చేయించాలని, గ్రౌండ్‌ను ప్రతి రోజు శుభ్రం చేయించాలని, సీనియర్ సిటిజన్స్ కోసం విశ్రాంతి గదిని నిర్మించాలని కోరారు.

మే డే ఘనంగా నిర్వహించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: మేడేను పారిశ్రామిక ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని టీయూసీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.రామయ్య కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో టీయూసీఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఏ.వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికుల శ్రమను కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి ఈ దేశసంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకుందని, దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. 29న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగే జిల్లా సదస్సు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి అశోక్, శ్రీనివాస్, రామదాసు, ఉపాధ్యక్షులు, పుల్లయ్య, బాబు, జిల్లా కోశాధికారి శరత్, నాయకులు లాల్ మియా, పుల్లారావు, గోస్ పుల్లయ్య, ధరావత్ సక్రు, పేరబోయిన వెంకన్న, ములకలపల్లి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


మెడికల్ క్యాంప్‌నకు విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: ఖానాపురం సీపీఎం హవేలి పార్టీ కార్యాలయంలో మెడికల్ క్యాంప్ నిర్వహణకు దాతల నుంచి మంచి స్పందన వస్తుందని పార్టీ హవేలి కార్యదర్శి దొంగల తిరుపతిరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఖానాపురం హవేలీ పరిధిలోని డివిజన్లలో పార్టీ కార్యకర్తలు డివిజన్ల వారీగా దళాలు ఏర్పాటు చేసుకొని ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తూ విరాళాలు వసూలు చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు పిన్నింటి రమ్య, గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి, గాలి అంజయ్య, నల్లమల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి తదితరులు పాల్గొన్నారు.

‘రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కేంద్రం తీరు’



ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

ఖమ్మంవన్‌టౌన్: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నేతలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ జిల్లా పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఖమ్మం 24, 26, 27వ డివిజన్లలో మంగళవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహించగా, చర్చి కాంపౌండ్ సెంటర్‌లో ఆయన మాట్లాడారు. పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరిచేలా వ్యవహరిస్తోందన్నారు. మేయర్ నీరజ, నాయకులు దొబ్బల సౌజన్య, బాలసాని లక్ష్మీనారాయణ, యరగర్ల హనుమంతరావు, మొక్కా శేఖర్‌గౌడ్, పాకాలపాటి విజయనిర్మల, కొత్తపల్లి నీరజ, రాపర్తి శరత్, రావూరి కరుణ, గజ్జెల లక్ష్మి, దొడ్డా నగేష్, పాలకుర్తి నాగేశ్వరరావు, శేషగిరి, వెంకన్న, పల్లెబోయిన చంద్రం, మందడపు మనోహర్, కన్నం ప్రసన్నకృష్ణ, షౌకత్ అలీ, శెట్టి రంగారావు, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.